“ఉపవాస విరమణలో త్వరపడినంత కాలం ప్రజలు శుభాన్ని కలిగి ఉంటారు.”

సహ్ల్ బిన్ సఅ్’ద్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి
వసల్లం ఇలా పలికినారు: “ఉపవాస విరమణలో త్వరపడినంత కాలం ప్రజలు శుభాన్ని కలిగి
ఉంటారు.”
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: సూర్యుడు అస్తమించినాడని నిర్ధారించుకున్న తరువాత, సున్నత్ ను పాటిస్తూ, ఉపవాసం విరమించడానికి విధించబడిన పరిమితులను పాటిస్తూ, ఉపవాసం విరమించడానికి తొందరపడినంత కాలం ప్రజలు “ఖైర్”ని (శుభాన్ని) కలిగి ఉంటారు.”

http://www.sunnah.global/hadeeth/te/show/4438